# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# అందాల రాణి ఎస్తేరు


**వ్రాసిన వారు**: Edward Hughes    **అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.

**వివరించిన వారు**: Janie Forest    **దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen



**కథ** 30 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**


**తెలుగు**    Telugu

ఎస్తేరు అందమైన అమ్మాయి. చిన్నతనంలోనే ఆమె తల్లిదండ్రులను కోల్పోయింది. ఆమె పినతండ్రియైన మొర్దకై ఆమెను పెంచి పెద్దచేశాడు. ఎస్తేరు తన పినతండ్రికి విధేయత చూపించి ఆయనను ఘనపరచిన ఒక మంచి కుమార్తె.



1



యూదురాలైన ఎస్తేరు పారశీక దేశములో జీవించింది. ఆమె పితరులు చెరపట్టబడి పారశీక దేశములోనికి తీసుకురాబడ్డారు. ఆరోజులలో అనేకమంది యూదులు పారశీక దేశంలో నివసించారు.

2


పారశీక దేశపు
రాజు తన
రాజ్యములోని
అధిపతులందరికి
గొప్పవిందు
చేయించాడు.
రాణియైన వష్తి
కూడ స్త్రీలకు
ప్రత్యేక విందు
చేయించింది.
3
ద్రాక్షారసమును
ఎక్కువగా సేవించిన
రాజు తన భార్యయైన
వష్తిని రాజ కిరీటం
ధరించుకొని ఆమె
అందాన్ని అందరికి
చూపాలని
ఆజ్ఞాపించాడు.
అందుకు రాణియైన
వష్తి నిరాకరించింది.
4
అందుకు రాజు కోపించి
భార్యలందరూ తమ భర్తలకు
విధేయత చూపించాలని అందరికి
తెలిసేలా చేయడానికి తన
అందాన్నిచూపించుటకు
నిరాకరించిన వష్తిని రాణిగా
ఉండకుండ తొలగించాడు.
5
రాజుగారికి క్రొత్త రాణిని
ఎన్నుకొనుటకు రాజు
సేవకులు అందమైన
కన్యకల కోసం రాజ్యమంతా
గాలించి వారిని రాజు
అంతఃపురమునకు తెచ్చారు.
రాజు ఎస్తేరును రాణిగా
ఎన్నుకుని ఆమెపై కిరీటం
పెట్టాడు. తన పినతండ్రి
తనకు చెప్పిన ప్రకారము
తాను యూదురాలినన్న
విషయం ఎస్తేరు
రాజుకు చెప్పలేదు.
6
ఎస్తేరు యొక్క పినతండ్రియైన
మొర్దకై రాజు గుమ్మములో
కూర్చునియుండగా రాజు
సేవకులైన ఇద్దరు ద్వారపాలకులు
రాజును చంపుటకై ఆలోచించారు.
ఈ సంగతిని మొర్దకై ఎస్తేరుకు
తెలిపి రాజు ప్రాణాన్ని కాపాడాడు.
ఇద్దరు సేవకులు చెట్టుకు ఉరి
తీయబడ్డారు. ఈ విషయములన్ని
రాజ్యసమాచార గ్రంథములో
వ్రాయబడ్డాయి.
7
ఈ సంగతులైన తరువాత రాజు హామానును
అందరికంటే ఎక్కువగా హెచ్చించాడు. రాజ
సేవకులందరూ అతనికి నమస్కారము చేసారు
గాని యూదుడైన మొర్దకై హామానుకు
నమస్కారము చేయలేదు.
8


దుష్టుడైన హామాను కోపించి మొర్దకైని మాత్రమే
కాకుండా రాజ్యములోనున్న మొర్దకై ప్రజలను
(యూదులు) కూడా చంపుటకు రాజు
అనుమతితో చట్టాన్ని
చేయించాడు.
9


ఇది భయంకరమైన చట్టము.
రాజ్యములో ఉన్న యూదులందరూ
ఉపవాసముండి మహా
దుఃఖములోను ఏడ్పులోను
రోదనములోను మునిగారు.
చంపబడుటకు సిద్ధంగాఉన్న తన
ప్రజలను కాపాడుటకు ఎస్తేరు
ప్రాణాలకు తెగిస్తుందా? తాను
యూదురాలినన్న విషయం
ఆమె రాజుకు
తెలుపుతుందా?
10


ఆ కష్ట సమయములో దేవుడు ఎస్తేరుకు ఒక గొప్ప ఉపాయమును ఇచ్చాడు.
ఆమె తాను చేయించబోవు విందుకు రావలసినదిగా రాజును మరియు
హామానును ఆహ్వానించింది. రాజు ఎస్తేరును నీకు కావలసినది కోరుకోమని
అడిగాడు. విందు సమయంలో తనకు కావలసినదానిని అడుగుటకు ఎస్తేరు
సిద్ధంగా ఉంది.
11


మొర్దకైని ఉరి తీయుంచుటకు హామాను
ఉరికొయ్యను సిద్ధము చేయించాడు.
12


ఆ రోజు రాత్రి రాజుకు నిద్ర
పట్టనందున రాజ్య సమాచారపు గ్రంథాన్ని
తెప్పించుకొని చదువుచుండగా తన
ప్రాణాన్ని కాపాడిన మొర్దకైకు ఏబహుమతి
ఇవ్వబడలేదని తెలుసుకొన్నాడు. మరుసటి
దినం రాజు హామానుతో రాజు
ఘనపరచాలనుకున్నవానికి
ఏమిచేయబడాలని
అడిగినప్పుడు హామాను
సంతోషంతో రాజు తనను
ఘనపరచబోతున్నాడని
అనుకున్నాడు.
13


హామాను రాజుకు ఈ విషయమై చాలా
సలహాలు ఇచ్చాడు. హామాను గొప్ప సంతోషంతో
"అట్టి మనుష్యునికి రాజవస్త్రము తొడిగించి తలపై
కిరీటం పెట్టి గుఱ్ఱముపై ఎక్కించి ఘనులైన
రాజుయొక్క అధిపతులలో ఒకడు అతనిని నడిపించి
ఘనపరచాలని చెప్పాడు."
14

అప్పుడు రాజు హామానుతో నీవు చెప్పిన
ప్రకారం ఆలస్యంచేయక యూదుడైన
మొర్దకైకి చేయుము అని ఆజ్ఞాపించాడు.




మొర్దకైని గుఱ్ఱముపై ఎక్కించి అతని ముందర
నడచినప్పుడు హామాను ఎలా అనుకొనిఉంటాడు?
అతడు (హామాను) మొర్దకైని మరింత ద్వేషించిఉంటాడు.
త్వరలో యూదులతో కలిసి మొర్దకై కూడా
చంపబడతాడు
అని అనుకొని
ఉండవచ్చు.




ఆ దినము తరువాత రాజు,
హామాను ఎస్తేరు సిద్ధము
చేయించిన విందుకు వచ్చారు.
"నీ కోరిక ఏమిటి?" అది నేను
నీకు అనుగ్రహిస్తాను అని రాజు
ఎస్తేరుతో అన్నాడు. దుష్టుడైన
హామాను పన్నాగమును
ఎస్తేరు రాజుకు వివరించింది.
"హామానును ఉరి తీయండి"
అని రాజు ఆజ్ఞాపించాడు.




యూదులు తమ్మును తాము రక్షించుకొనుటకు రాజు
మరియొక శాసనమును చేయించాడు. యూదులందరూ అద్భుతంగా
రక్షించబడ్డారు. రాజు మొర్దకైని హెచ్చించాడు. యూదులందరూ తమవారికి
బహుమానములు పంపుకొని సంతోషించారు. ఇప్పటికీ యూదులు దేవుడు
తమను రాణియైన ఎస్తేరు ద్వారా కాపాడిన సంగతిని గుర్తుచేసుకొంటారు.




అందాల రాణి ఎస్తేరు

ఈ కథను మనము బైబిలులో

ఎస్తేరు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!